పత్రికాప్రకటన కాకినాడ, సెప్టెంబరు 4, 2018.

కేరళ సహాయ నిధికి విద్యుత్ ఉద్యోగుల విరాళం రూ.6,66,666.00లు

ఇటీవల కేరళలో సంభవించిన వరదల వలన నష్టపోయిన కేరళ వాసులను ఆదుకోవాలని సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ చింతాసత్యనారాయణరెడ్డి గారి పిలుపు మేరకు తూర్పుగోదావరి జిల్లా జిల్లా విద్యుత్ ఉద్యుగులు అందరూ తమ వంతు విరాళాలు ఇచ్చి రూ.6,66,666.00లు( అక్షరాల ఆరులక్షల అరవై ఆరువేల ఆరువందల అరవై ఆరు) రూపాయలు సేకరించారు. శ్రీ చింతాసత్యనారాయణ రెడ్డిగారు రూ.6,66,666.00లు డిమాండ్ డ్రాఫ్టును కేరళ సహాయ నిధి నిమిత్తం జిల్లా కలెక్టరు గారికి ది.4.9.18 వ తేదీన అందజేసినారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖకు సంబందించిన డివిజనల్ ఇంజనీర్లు, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ చింతా సత్యనారాయణరెడ్డిగారు మాట్లాడుతూ ఈ రూ.6,66,666.00లు డిమాండ్ డ్రాఫ్టు కాకుండా అక్షరాల 2లక్షల రూపాయలు విలువగల సామాగ్రిని ప్రత్యేక వాహనం ద్వారా కేరళకి పంపించి మారుమూలల బాగా దెబ్బతిన్న గ్రామాలలో పంపచడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ విధంగా కేరళ సహాయ నిధికి విరాళాలు అందించిన విద్యుత్ ఉద్యోగులను ఆయన అభినందించారు.

( సమాచార శాఖచే జారీ)